ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -222 పేజీలు - 08 వెల - 04/- గురువారం 12 జూన్ 2025



# జనం గుండెల్లో జలగం



జూన్11ఆంధ్ర ప్రగతి

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పునాది జలగం
## నేడు మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 27వ వర్ధంతి




**సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి వ్యాపార రంగంలో అడుగుపెట్టిన ఆయన పెరిగింది రాజకీయ రణరంగంలో అనేక ఒడిదుడుకులు, ఓటములు ఎదురైనా వెనక అడుగు వేయలేదు. కష్టాలు, కన్నీళ్లు అవమానాలు ఎదురైనా ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమానంతో కార్యకర్తల కష్టంతో నాయకుల కృషితో స్వీయ నిర్ణయాలతో ఆయన అధిరోహించిన శిఖరాలు ఎన్నో...ఎన్నెన్నో...ప్రజా సమస్యల పరిష్కారంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిలో అధికారుల సహకారంతో ప్రజల హృదయాల్లో గుర్తుండే విధంగా చారిత్రాత్మక సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, నీటి ప్రాజెక్టులు, పరిశ్రమ స్థాపనలు, యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారం ఎన్నెన్నో అమలుచేసిన చిరస్మరణీయుడు ఆయనే ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు. జలగం వెంగళరావు 27వ వర్ధంతి**

### జలగం బాల్యం విద్యాభ్యాసం

శ్రీకాకుళం జిల్లా రాజం దగ్గర సోపేరు లో 1922 మే 4వ తేదీన మాతామహుల ఇంట జలగం వెంగళరావు జన్మించారు. తండ్రి కృష్ణాజిల్లాలోని జమీందారు ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. జలగం వెంగళరావుకు రామారావు, కొండలరావు ఇద్దరు సోదరులు, సత్యవతమ్మ, తాయారమ్మ సోదరీమణులు. తండ్రి ఉద్యోగం చేస్తున్న కేసరపల్లిలో బాల్యం గడపడంతో పాటు ప్రాథమిక విద్యను పూర్తి చేసి గన్నవరం తాలూకా హై స్కూల్ నందు ఎస్ఎస్ఎల్సి ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో భారత దేశ ఉధృతంగా ఉద్యమిస్తున్న రోజులు. ఆ సమయంలోనే జలగం భావి జీవితానికి మంచి పునాదులు పడ్డాయి.

### స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తి

స్వాతంత్ర ఉద్యమంలో లక్షలాదిమంది ప్రజలు దేశవ్యాప్తంగా చరసాలలో మగ్గుతున్నారు. స్వాతంత్ర ఉద్యమ విషయాలను విజయవాడ కేంద్రంగా పత్రికల్లో పుస్తకంలో వస్తున్న వార్తలతో పాటు ఇంక్విలాల్ జిందాబాద్ అనే నినాదం జలగం వెంగళరావుని ఉద్యమం వైపు ఆకర్షించింది. ఈ క్రమంలో కృష్ణాజిల్లా మాధవరానికి చెందిన వెలుగులేటి మాధవరావు కుమార్తె మంగాయమ్మతో వివాహం జరిగింది. వివాహ బంధం వెంగళరావు జీవితాన్ని మలుపు తిప్పింది. మామతో కలిసి బయ్యనిగూడెం గ్రామం లో భూములు కొనుగోలు చేసుకుని ఒకపక్క వ్యవసాయం చేస్తూ వ్యాపారం చేశారు. స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ సంస్థ ఏర్పడింది. ఆ సంస్థలో జలగం వెంగళరావు 22 సంవత్సరాల వయసులోనే చేరి ఒక ప్రక్క వ్యవసాయం మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజలను సమీకరించి గ్రామాలలో దౌర్జన్యాలు వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పనిచేస్తూ రాణించారు. ఆ తరుణంలో నిజాం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని రద్దు చేయడంతో 1930లో తెలంగాణలోని అన్ని జిల్లాలలో నాయకులందరూ సమావేశమై ఆంధ్ర మహాసభ ద్వారా నిజాం కు వ్యతిరేకంగా పనిచేశారు. 1947 ఆగస్టు 10వ తేదీన దేశం మొత్తం స్వాతంత్రం సాధించిన నిజాం, మరికొన్ని సంస్థలు విముక్తికి నోచుకోలేదు. తిరువూరు కేంద్రంగా చింతలపూడి వరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా నిజాముకు వ్యతిరేకంగా జలగం వెంగళరావు పనిచేశారు. 1948వ సంవత్సరంలో చింతలపూడి వద్ద కొంతమంది కార్యకర్తలను జలగం వెంగళరావుని రజాకార్లు అరెస్టు చేసి ఏలూరు సబ్ జైల్లో 15 రోజులు నిర్బంధించారు. సెప్టెంబర్ 17న నిజాం సంస్థానం స్వతంత్ర భారతదేశంలో కలిసిన సమయంలో జిల్లాలోని ఒక ప్రజా నాయకుడుగా జలగం వెంగళరావు ఎదిగారు.

### జలగం రాజకీయ ప్రస్థానం

1952లో వేంసూరు నియోజకవర్గము నుండి స్వతంత్ర అభివృద్ధిగా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓపిక చెందారు. 1957 వ సంవత్సరంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికై అప్పుడు జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకి కృషి చేశారు. వరంగల్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా ప్రత్యేక ఏర్పాటు కాక మొట్టమొదటి ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గా ఆయన ఎన్నికయ్యారు. 1962వ సంవత్సరంలో రాష్ట్ర శాసనసభకు వేంసూరు నియోజకవర్గం నుండి జనగాం వెంగళరావు విజయం సాధించి జిల్లా రాష్ట్ర రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1963 లో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులుగా నియమించబడ్డారు. 1969 జూలైలో కాసు బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో హోం మంత్రిగా లా అండ్ ఆర్డర్ తో నియమించబడ్డారు. ఆకారంలో పోలీస్ అభివృద్ధికి చర్యలు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. 1972లో శాసనసభ ఎన్నికల్లో వేంసూరు నుండి విజయం సాధించి పీవీ నరసింహారావు మంత్రివర్గంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశారు. ఇందిరా గాంధీ నిర్ణయం మేరకు 11 మాసాల రాష్ట్రపతి పాలన అనంతరం రాజకీయ అనుభవం, ప్రజాబలం గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1977 వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్ర బిడ్డగా పుట్టి మెట్టినిల్లు తెలంగాణ నాయకుడుగా ఉభయ ప్రాంతాల వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జలగం వెంగళరావు రాజకీయాలలో చెరగని ముద్రను వేశారు. ఆంధ్ర, తెలంగాణ రాయలసీమ ప్రాంతాల తాగు సాగు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందడుగు వేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందించడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధి విద్యుత్ ఉత్పాదనను పెంచారు. జల విద్యుత్ కేంద్రాలను కొత్తగూడెం థర్మల్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసి పారిశ్రామిక అవసరాలు తీర్చి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేశారు. రైల్వే మరమ్మత్తుల కర్మాగారని నిర్మించారు, సింగరేణి క్వారీల్లో బొగ్గు ఉత్పత్తిని పెంచి కేంద్రం చేతులకు పోకుండా సింగరేణి సంస్థను కాపాడారు. దేశానికి తలమానిక మైన మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం ద్వారా విదేశీ మారకద్రవ్యం లభించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అనేక కళాశాలలు ఏర్పాటు చేసి నాగార్జున వరంగల్ కాకతీయ, హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీలు ఏర్పాటుచేసి విద్య అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. 1986లో కేంద్ర మంత్రిగా రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో చేరి ఔషధారణ తయారు చేసే ఫార్మా కంపెనీలో నెలకొల్పారు. రాజకీయంలో పూర్తి అనుభవం సాధించిన జలగం వెంకటరావు పాలన అనుభవంతో కీలక భూమికను పోషించడమే కాకుండా పరిపాలన దక్షత కలిగిన నాయకుడిగా ప్రజల నాయకుల విశ్వాసాన్ని చూరగొన్నారు.

### జలగం కుమారులు తండ్రి బాటలోనే...

జలగం వెంగళరావు పెద్ద కుమారుడు జలగం ప్రసాద్ రావు జిల్లా కోపరేటివ్ బ్యాంకు చైర్మన్గా, రెండు పర్యాయలు సత్తుపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించి నేదురమల్లి జనార్ధన్ రెడ్డి మంత్రివర్గంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశారు. చిన్న కుమారుడు జలగం వెంకటరావు సత్తుపల్లి నియోజకవర్గం నుండి ఒకసారి కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఒకసారి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు అందించి తండ్రి బాటలోనే నడిచారు. ఖమ్మం జిల్లా నుండి రాజకీయాలు నడిపిన వెంగళరావు కుటుంబం 6 దశబ్దాలుగా జిల్లాలో, రాష్ట్రంలో, కేంద్రంలో నిరాటంగాకంగా, నిజాయితీగా, ప్రజలకు అండగా రాజకీయాలు కొనసాగిస్తున్నారు. జలగం వెంగళరావు ప్రజల విశ్వాసంతో నమ్మకమైన ప్రజానాయకుడిగా వెలుగొందారు. నాగార్జునసాగర్ నీళ్లలో నా నీడ కనబడుద్ది... తినే పళ్లెంలో వెంగళరావు బొమ్మ కనబడుతుంది అని ధైర్యంగా చెప్పగలిగిన ఏకైక నాయకుడు జలగం వెంగళరావు. ప్రజలు నన్ను నాయకుడుగా నిలబెట్టారు... వారి పనులు పూర్తి చేస్తాను అని ప్రజలకు మనోధైర్యాన్ని కలిగించిన నాయకుడే జలగం వెంగళరావు. పరిపాలన దక్షుడు, నిరంతర శ్రమజీవి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తపన పడిన వ్యక్తి జలగం వెంగళరావు నేటి తరం నాయకులకు ఆదర్శవంతుడు. జూన్ 12వ తేదీన హైదరాబాదులోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. నేడు ఆయన27 వ వర్ధంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిద్దాం

---

## ప్రధానితో భేటీ కావాలంటే కరోనా టెస్ట్

న్యూఢిల్లీ: దేశంలో కొవిడ్ మహమ్మారి రోజురోజుకూ వ్యాపిస్తోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ అ ధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్టు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ బు ధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్ర స్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7121 కి చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2223 యాక్టివ్ కేసులుండగా, గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు.కరో నా కొత్త వేరియంట్పై భయాందోళనలు అవసరం లేదని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల ని అధికారులు సూచించారు. డేటా బోర్డు లో వెల్లడించిన సమాచారం ప్రకారం%ూ% దేశంలో మొత్తం 7121 కేసులు ఉండగా, కేరళలో అత్యధికంగా 2223 కే సులు నమోదయ్యాయి.గుజరాత్ 1223, ఢిల్లీ 757, పశ్చిమబెంగాల్ 747, మహారాష్ట్ర 615, కర్ణాటక 459, ఉత్తరప్రదేశ్ 229, తమిళనాడు 204,రాజస్థాన్138,హర్యా నా125,ఎపి72, మధ్యప్రదేశ్ 65, మహారాష్ట్ర 615, ఛత్తీస్‌గఢ్ 48, బీహార్ 47, ఒడిశా41,సిక్కిం,పంజాబ్‌లలో33కేసులు, తెలంగాణ11 పుదుచ్చేరి,ఝూర?ండ్ ల్లో చెరో 10కేసులు, జమ్ముకశ్మీర్ 9, అ స్సాం, గోవాల్లో 6, చండీగఢ్ , ఉత్తరాఖండ్ 3, హిమాచల్‌ప్రదేశ్ 2,మణిపుర, త్రిపుర చెరో కేసు నమోదయ్యాయి.

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత
# ఆందోళనలో తల్లిదండ్రులు

హైదరాబాద్:**జూన్11ఆంధ్ర ప్రగతి**

జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి.ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టు కుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్



స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉన్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్దు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీ ఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

### శ్రీలీల కోసం మంత్రి స్పీచ్‌కి బ్రేక్..
## సీనియర్ యాంకర్‌పై నెటిజన్ల ఆగ్రహం




హైదరాబాద్:**జూన్11ఆంధ్ర ప్రగతి**

సాధారణంగా ఏదైనా కార్యక్రమం జరుగుతుందంటే.. దాన్ని నిర్వహించడంలో యాంకర్ కీలక పాత్ర పోషిస్తారు. కార్యక్రమానికి హాజరైన వాళ్లు ఎవరు నొప్పించుకోకుండా.. కార్యక్రమం సజావుగా సాగేలా చూసుకొనే బాధ్యత యాంకర్‌ది. కానీ, ఇటీవల ఓ సీనియర్ చేసిన పనికి ఆమెపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆమె మరెవరో కాదు.. యాంకర్ ఝాన్సీ. సీత (షి ఈజ్ ది హీరో ఆల్వేస్-%బా×ునాూ%) కార్యక్రమానికి ఝాన్సీ యాంకర్‌గా వ్యవహరించారు. అయితే ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి శ్రీధర్ బాబుకు ఆమె వల్ల చేధు అనుభవం ఎదురైంది. మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఆయన మైక్ ఆఫ్ అయింది. కొంతసేపు ఏ జరుగుతుందో.. ఆయనకు అర్థం కాలేదు. వెంటనే ఝాన్సీ వచ్చి మంత్రికి క్షమాపణ చెప్పి.. నటి శ్రీలీలను వేదిక పైకి ఆహ్వానించారు. అంటే శ్రీలీల కోసం తన ప్రసంగాన్ని అడ్డగించారని శ్రీధర్ బాబుకు అర్థమైంది. దీంతో ఆయన సైలంట్‌గా ఉన్నారు. శ్రీలీల వేదిక మీదకు వచ్చిన వెంటనే ఆయన నవ్వుతూ పలకరించారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. 'ఒక హీరోయిన్ కోసం సభా మర్యాదను పాటించకుండా.. ఓ మంత్రి స్పీచ్‌ని అడ్డుకుంటారా?' అంటూ యాంకర్ ఝాన్సీపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -222 పేజీలు - 08 వెల - 04/- గురువారం 12 జూన్ 2025

# నేడే తల్లికి వందనం



కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది

## 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు



- ఈ సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం పథకం ప్రారంభం
- తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం
- ఈ పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8,745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం

**అమరావతి, జూన్ 11ఆంధ్ర ప్రగతి :** సూపర్ సిక్స్ హామీల్లో మరో కీలక పథకం అమలుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భంగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం ప్రతి విద్యార్థికి రూ.15 వేలు చొప్పున నిధులు విడుదల చేయనుంది. మొత్తం 67,27,164 మంది విద్యార్థుల తల్లులకు రూ.8,745 కోట్లు ఈ నెల 12న జమ చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కాగా, మరుగుదొడ్ల నిర్వహణ నిధికి రూ.1,000, పాఠశాల నిర్వహణ నిధి కోసం మిగతాది 4లో...

### అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో

# కృష్ణంరాజు అరెస్ట్

- భీమిలి గోస్తనీనది సమీపంలో కృష్ణంరాజును అదుపులోకి తీసుకున్న తుళ్లూరు పోలీసులు
- అసభ్యకర వ్యాఖ్యల కేసులో కృష్ణంరాజు ఏ1 నిందితుడు
- సాక్షి టీవీ చర్చలో "అమరావతి వేశ్యల రాజధాని" అంటూ కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్య
- ఇదే కేసులో ఇప్పటికే సాక్షి కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, రిమాండ్
- రాష్ట్రవ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు, పలుచోట్ల కేసులు నమోదు



**అమరావతి, జూన్ 11ఆంధ్ర ప్రగతి :** రాజధాని అమరావతి మహిళలను కించపరిచేలా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నేపథ్యంలో, అసభ్యకర వ్యాఖ్యల కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న కృష్ణంరాజును భీమిలి గోస్తనీనది సమీపంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయన్ను విచారణ నిమిత్తం మంగళగిరికి తరలిస్తున్నట్లు సమాచారం. వైసీపీ అనుబంధ సాక్షి టీవీలో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యాతగా వ్యవహరించగా, అందులో పాల్గొన్నమిగతాది 4లో...



## దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

- ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి
- అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ,జూన్ 11ఆంధ్ర ప్రగతి :** దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసు లు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మిగతాది4లో...

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

- గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన
- మా హయాంలో రైతులకు స్వర్ణయుగం
- రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం
- పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్
- కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం



**ఒంగోలు,జూన్ 11ఆంధ్ర ప్రగతి :** రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు.మిగతాది 4లో...

## యువతలో వ్యాపార నైపుణ్యాభివృద్ధి

- సైయెంట్, ఏఐసీటీఈల సహకారం
- లోకేశ్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం



**,అమరావతి, జూన్ 11ఆంధ్ర ప్రగతి :** యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధిలో సహకారం కోసం ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ సైయెంట్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ)తో రాష్ట్ర ప్రభుత్వం త్రైపాక్షిక ఒప్పందం చేసుకుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేశ్ సమక్షంలో బుధవారం మిగతాది 4లో...

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..



- తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను
- తెలంగాణకు ప్రథమ శత్రువు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, జూన్ 11ఆంధ్ర ప్రగతి :** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలం గాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండి పడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటా యింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు.మిగతాది 4లో...

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం నిర్మాణం



- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

**హైదరాబాద్,జూన్ 11ఆంధ్ర ప్రగతి :** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది మిగతాది 4లో...

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

(మొదటి పేజీ తరువాయి)

రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది
రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల



కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.



# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్‌ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# యువతలో వ్యాపార నైపుణ్యాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఉండవల్లిలోని నివాసంలో ఈ అవగాహన ఒప్పందం కుదిరింది. నగర ఆధారిత ఇన్నోవేషన్లు, క్లస్టర్లు ప్రారంభించేందుకు సైయెంట్, ఏఐసీటీఈ సహకారం అందిస్తాయి. విశాఖపట్నం నుంచి సహకారాన్ని ప్రారంభిస్తారు. ఈ ఒప్పందంతో విద్యా సంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడిదారుల మధ్య పరస్పర సహకారాన్ని పెంపొందించేలా చేస్తారు. సృజనాత్మకత, పరిశోధన అంశాలపై ఐ-కేఆర్, ఐ-కేఫ్ అనే కేంద్రాలను ప్రారంభిస్తారు. క్లస్టర్ స్థాయి సదస్సులు, మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఒప్పందం అమలు కోసం నోడల్ విభాగంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ పనిచేయనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు గణేశ్ కుమార్, భరత్ గుప్తా, సైయెంట్ ఫౌండర్ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఏఐసీఈటీ వైస్ చైర్మన్ అహయ్ జేరే, ఇతర ప్రతినిధులు పీఎన్ఎసవీ నరసింహం, దీపన్ సాహు పాల్గొన్నారు.

# కృష్ణంరాజు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణంరాజు "రాజధాని అమరావతి వేశ్యల రాజధాని" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రసారమైన వెంటనే రాష్ట్ర ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావులతో పాటు సాక్షి యాజమాన్యం కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ పలుచోట్ల ఆందోళనలు జరిగాయి.ఈ వ్యాఖ్యలపై రాజధాని ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు పోలీస్ స్టేషన్లలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ వివాదాస్పద వ్యాఖ్యల వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ కూడా స్పందించింది. తెలుగుదేశం పార్టీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఈ విషయాన్ని జాతీయ మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు.ఇదే కేసులో, సాక్షి టీవీ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయనకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. తాజాగా కృష్ణంరాజు అరెస్టుతో ఈ కేసులో దర్యాప్తు మరింత ముమ్మరం కానుంది.

## కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేద న్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# విశాఖలో ఏవియేషన్ వర్సిటీ

### పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు ప్రతిపాదన

**అమరావతి,జూన్ 11ఆంధ్ర ప్రగతి :** విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. దానికితగ్గ పరిశీలన చేయాలని కోరారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల పనుల పురోగతిపై వెలగపూడి సచివాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. దీనికి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ విమానాశ్రయం టెర్మినల్ భవనం డిజైన్‌లు అత్యంత ఆకర్షణీయంగానూ, విభిన్నంగానూ ఉండాలని స్పష్టం చేశారు. జాతీయ రహదారిని అనుసంధానం చేసేలా ర్యాంప్ నిర్మాణం ఉండాలని సూచించారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్‌లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా అన్ని నిర్మాణాల్లోనూ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా చూడాలన్నారు. కూచిపూడి నృత్యభంగిమ చిత్రాలు, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్‌లు రూపొందించాలని చెప్పారు. నిర్దేశిత గడువులోగా వీటిని పూర్తి చేయాలన్నారు.కడప, రాజమండ్రి టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని చంద్రబాబుకు రామ్మోహన్‌నాయుడు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటీ రిపోర్టుపై పనిచేస్తున్నామని చెప్పారు. అమరావతి విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూపరిశీలన జరుగుతోందని, దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలోనే నివేదిక ఇస్తుందన్నారు. ల్యాండ్ పూలింగ్ పక్రియ పూర్తయితే తదుపరి పనులు చేపడతామని చెప్పారు. విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశంలో వివిధ నగరాలకు కనెక్టివిటీని పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులను నడిపేందుకు ట్రూజెట్ సంస్థ ముందుకు వస్తోందన్నారు. మరోవైపు విజయవాడ-సింగపూర్, తిరుపతి-మస్కట్ మధ్య కూడా త్వరలోనే విమాన సర్వీసులు కూడా మొదలు కానున్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఖతార్ ఏవియేషన్ ఎండీ సిద్ధంగా ఉన్నారని వివరించారు.

# నేడే తల్లికి వందనం

మరో రూ.1,000 చొప్పున మినహాయించి మిగిలిన రూ.13వేలు ఖాతాలో జమ చేయాలని నిర్ణయించారు. ఈ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సమీక్షించారు. అర్హులైన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయాలన్నారు. పథకానికి నిధుల ఇబ్బంది తలెత్తకుండా చూడాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను సీఎం ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన విద్యార్థులతో పాటు ఒకటో తరగతిలో, ఇంటర్ ఫస్టియర్‌లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు కూడా పథకం అమలు చేయాలని స్పష్టం చేశారు. పథకం అమలులో ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు. సాంకేతిక కారణాలతో ఎవరైనా విద్యార్థుల పేర్లు లేకపోతే దరఖాస్తుకు అవకాశం కల్పించి, నిధులు విడుదల చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. కాగా, గత వైసీపీ ప్రభుత్వం చివరిసారిగా 2023లో 'అమ్మ ఒడి' పథకం అమలు చేసింది. అప్పట్లో 83,15,341 మంది విద్యార్థులకు సంబంధించి 42,61,965 మంది తల్లులకు రూ.6,392.94 కోట్లు విడుదల చేసింది.

# రైతులు మెరుగైన దిగుబడిపై దృష్టి సారించాలి.

## రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్. శ్రీమతి రాజకుమారి గణియా.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్, 11:** రైతులు మెరుగైన దిగుబడిని సాధించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆదాయాన్ని తగ్గించే దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణంలోని వ్యవసాయ పరశోధన కేంద్ర ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడి సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నీటి సదుపాయం, సారవంతమైన భూమి సంవృద్ధిగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని, భూమి సారవంతంగా ఉంటేనే పెట్టుబడి తగ్గి దిగుబడి పెరిగి రైతులకు మంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం అభివృద్ధి పరంగా ముందుకు వెళ్తుందన్నారు. రైతులకు అవసరమైన తోడ్పాటు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందన్నారు. రైతులు పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేస్తూ ఉండాలన్నారు. చిరుధాన్యా పంటలైన కొర్రలు, రాగులు, సోయాబీన్ తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సాహించాలన్నారు. అలాగే ప్రకృతి



వ్యవసాయంపై కూడా పెద్ద ఎత్తున దృష్టి సారించాలని జిల్లాలో పురుగుల మందులు, నీటిని అవసరానికి మించి వినియోగిస్తున్నారని వాటిని తగ్గించే దిశగా అవగాహన కల్పించాలన్నారు. రైతు కుటుంబాలు కూడా ఆనందంగా, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జిల్లాలో 7 రహదారి నిర్మాణలకు రూ.10.89 కోట్లు కేటాయింపు.


## సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ సిసి రోడ్డు నిర్మాణానికి రూ.4.5 కోట్లు. బిరాప్తు న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 11:** జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన రహదారి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. బుధవారం స్థానిక సంజీవ్ గేటు వద్ద సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు వివిధ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తో కలిసి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డిఈ శ్రీధర్ రెడ్డి, అదనపు మున్సిపల్ కమీషనర్ దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాల క్రింద మంజూరైన వివిధ రహదారి పనులు, ఇతర నిర్మాణ పనులకు అనుమతులు రావడం జరిగిందన్నారు. జిల్లాలో రహదారి పనులు, తదితర మొత్తం 7 పనులకు గాను రూ.10.89 కోట్లు కేటాయించారని, అదే విధంగా సంజీవ్ నగర్ నుండి శ్రీనివాస నగర్ వరకు నిర్మించనున్న సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడానికి గాను రూ.4.5 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ఎత్తున రహదారి, తదితర నిర్మాణ పనులకు అనుమతులు వచ్చేందుకు కృషి చేసిన రహదారి, భవనాల మౌలిక సదుపాయాల మంత్రి జనార్ధన్ రెడ్డికి జిల్లా ప్రజల తరపున కృత్ఞతలు తెలిపారు.జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం పూర్తైన సందర్భంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన 968 పనులకు గాను 102.62 కోట్లతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 198 పనులకు రూ.206.14 కోట్లకు సంబంధించిన శంకుస్థాపన చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు అధికారులు, ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాలు పంచుకోవాలన్నారు.అంతకుముందు వివిధ పథకాల క్రింద కేటాయించిన రహదారి పనులకు సంబంధించిన శిలఫలఖాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి ఆవిష్కరించారు.

# రైతు మిత్ర గ్రూపులకు సబ్సిడీ ద్వారా యాంత్రిక పరికరాలు అందించిన మంత్రి ఫరూక్.



**ఆంధ్రప్రగతి నంద్యాల రూరల్ జూన్ 11:** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో న్యాయ శాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ యన్.యం.డి. ఫరూక్ చే రాయమల్పురం మరియు చాపిరేవుల గ్రామ రైతు మిత్ర గ్రూపులకు వ్యవసాయ యాంత్రీకరణ బ్యాంకు ల ద్వారా రైతులకు డ్రోన్స్ 80% సబ్సిడి పై అందించడం జరిగింది. ఈ డ్రోన్స్ మొత్తం ధర 9,80,000 కాగా అందులో 50%మొదట రైతు గ్రూపులు బ్యాంకులో జమచేశాక బ్యాంకు వారు 50% రుణం ఇవ్వడం జరుగుతుంది.ఇందులో ప్రభుత్వం 80 %సబ్సిడీ మొత్తం వారి కి జమచేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ యంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం రైతు మిత్ర గ్రూపులకు డ్రోన్స్ 80% సబ్సిడీ పై అందచేస్తుందని తెలియజేశారు.డ్రోన్స్ వలన మందులు పిచికారి చేయడం సులభంగా ఉంటుందని, అదే విధంగా వ్యవసాయ కూలీల కొరత ఉండడం వలన డ్రోన్స్ తో తక్కువ కాలం లో ఎక్కువ పొలంలో పిచికారి చేసుకోవచ్చని, అదేవిధంగా పంట మొత్తం సమానంగా మందు పిచికారి చేయబడిందని, డ్రోన్స్ ద్వారా తక్కువ ఖర్చుతో మందును సమర్థవంతంగా పిచికారి చేసి ఎక్కువ లాభాలు పొందేవిధంగా చేస్తాయని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విశ్వనాథ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రసాద రావు గారు, తహసిల్దార్ శ్రీనివాసులు,ఎంపీడీవో సుగుణ శ్రీ ,ఈవోఆర్డి జ్యోతి,నాయకులు కాశన్న చంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి జయ చంద్రారెడ్డి, జోజి రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల గౌరవాన్ని కించపరిచే వైసీపీ పార్టీ నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** ఆంధ్రుల రాజధాని అమరావతికి వ్యతిరేకంగా సాక్షి మీడియా నిర్వహించిన డిబేట్‌లో, వైసీపీ నాయకులు అమరావతి ప్రాంత మహిళలను “వేశ్యలు” అనే నీచ వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్రంలోని మహిళల గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీసిన ఘటనగా పేర్కొంటూ, నంద్యాల పట్టణం నడిబొడ్డున మహిళలు బహిరంగంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో రాజ్ టాకీస్ నుంచి గాంధీ చౌక్ వరకు మంగళవారం నిర్వహించిన భారీ నిరసన ర్యాలీ కార్యక్రమంలో మహిళా నాయకులు, విద్యార్థినులు, సామాజిక కార్యకర్తలు, టీడీపీ మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలపై ఈ విధంగా అశ్లీలంగా మాట్లాడిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళ నాయకులు మాట్లాడుతూ మహిళలపై చేసిన దుర్మార్గమైన వ్యాఖ్యల విషయంలో జగన్ మోహన్ రెడ్డి మరియు భారతి రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.ఈ వ్యాఖ్యల వెనుక వ్యవస్థను తేలికగా తీసుకోకుండా, సజ్జల రామకృష్ణ రెడ్డిని అరెస్ట్ చేయాలి.మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా పని చేస్తున్న సాక్షి ఛానల్ మరియు సాక్షి పత్రికను తక్షణమే నిషేధించాలి.రాష్ట్రవ్యాప్తంగా మహిళల గౌరవాన్ని కాపాడే విధంగా చట్టాలు కఠినతరం చేయాలి.అదే విధంగా రాష్ట్రంలో మహిళలను కించపరిచే వ్యాఖ్యలు ఎవరరు చేసిన సరే, నిందితులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు విజయ గౌరీ, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీదేవి, పద్మలత, నాగరత్నమ్మ, వహీదా, మేఘన భారీ సంఖ్యలో మహిళ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.


# కబ్జాదారులనుండి దేవాలయ భూములు కాపాడండి.!

## హిందూ దేవాలయాల స్థలాలు కాపాడుకుందాం. నకిలీ పట్టాలు సృష్టించి 30 సెంట్ల భూమిపై కబ్జా దారుల కన్ను. నంద్యాల జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి అభిరుచి మధు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** నంద్యాల పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్లో దేవాలయానికి సంబంధించిన భూమి నీ కబ్జా దారుల నుంచి కాపాడాలని జిల్లా ఎస్పీ దృష్టికి నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కోరారు.నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ను నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మదు కలిసి దేవాలయం సంబంధించిన స్థలం కబ్జా వివరాలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారులోని వైఎస్సార్ నగర్ లోని టీచర్స్ కాలనీలో పెద్దమ్మ,సుంకలమ్మ దేవాలయాన్ని ఆ ప్రాంతప్రజలు ఏర్పాటు చేస్తున్నారు.పేద ప్రజలైనా దేవాలయం నిర్మించడానికి ముందుకురావడం సంతోషం అన్నారు.ఇటీవల కొందరు కబ్జా దారులు నకిలీ పట్టాలు సృష్టించి దేవాలయానికి సంబంధించిన 30 సెంట్ల భూమిని అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారని ఆ ప్రాంతవాసులు నన్ను కలిసి న్యాయం చేయాలని కోరారు.ఈ రోజు ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించి వారితో మాట్లాడి ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం చేస్తానని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హిందూ దేవాలయాలకు సంబంధించిన స్థలాలు కబ్జా కోరల్లో చిక్కుకొని పోతున్నాయని అన్నారు.హిందూ దేవాలయాల స్థలాలు కాపాడుకోవాలన్నారు.గతంలో ఈ దేవాలయము సంబంధించి స్థలాలు కొందరు కబ్జా దారులు ఆక్రమించుకునేందుకు ప్రయతిస్తున్నారని ప్రింట్,ఎలక్ట్రానికి,సోషల్ మీడియా,గ్రూపుల్లో వచ్చిందన్నారు.దేవాలయాల భూములు కబ్జా చేస్తే చట్టం తన పని చేసుకుంటుందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలోనే దేవాలయము కు సంబంధించిన కబ్జా పై ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్ళడంతో న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.దేవాలయాలకు చెందిన భూములు,స్థలాలు ఆక్రమించిన,విక్రయించిన నేరమన్నారు.దేవాలయాల భూముల పరిరక్షణకు ముందుంటామనీ భరోసా ఇచ్చారు.





# జర్నలిస్టుల పిల్లల ఉచిత విద్యకు సహకరిస్తాం..!

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** నంద్యాల జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు తమ సహకారం తప్పనిసరిగా ఉంటుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలని వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని,జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం ఇస్తామని చెప్పారని ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు.రానున్న రోజుల్లో పాత్రికేయుల పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య పొందడం హక్కుగా భావిస్తున్నామన్నారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న రిపోర్టర్స్ క్షేమం కోసం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ముందుంటుందన్నారు. వార్తల సేకరణలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐఆర్ఏ అండగా నిలుస్తుందని ఐఆర్ఏ జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా అన్నారు. స్వేచ్ఛగా జీవించడంతో పాటు స్వేచ్ఛగా వార్తలు రాయడం కూడా ప్రాథమిక హక్కుగా భావిస్తున్నామన్నారు. అందుకే ఐఆర్ఏ అంటే విలేకరుల సంక్షేమానికి గుర్తుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఐఆర్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు,జిల్లా అధ్యక్షులు లెజెండ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశాన్ని అమృత పాలన చేసిన బీజేపీ ప్రభుత్వం.!

-మోదీ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళు. -ఆహారభద్రత,ఆరోగ్యభద్రతపై ప్రత్యేక దృష్టి.

-ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలో 4 వ స్థానం. -ప్రపంచదేశాల్లో భారత్ కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన మోదీ సర్కార్.

-ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా చూపించారు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** భారత దేశంలో బిజెపి ప్రభుత్వం అమృత పాలన సాగించడంతో ప్రజల మన్నన పొందిందని డాక్టర్ వినిషా,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.నంద్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ హయంలో 11 సంవత్సరాల అమృత కాలంగా పరిగణిస్తూ ఏర్పాచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,డాక్టర్ వినిషా,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ హయంలో భారత దేశం లో అమృత పాలన సాగించడంతో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల మన్ననలు పొందిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లు లా పెద్ద పీఠం వేశారని అన్నారు.పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆహార భద్రత,ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు.ఆర్థిక అభివృద్ధిలో ప్రపంచంలో 4 స్తనానికి తీసుకొచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.ప్రపంచదేశాల్లో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు.కాశ్మీర్ లో పహల్గం లో టూరిస్టులపై ముష్కరుల దాడిలో 28 మందిని పొట్టన పెట్టుకోవడంతో ఆపరేషన్ సిందూర్ తో భారత్ సత్తా అందరికీ చూపించారన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజలకోసం 50 సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.ఉచిత రేషన్,గ్రామీణ ఉపాధి హామీ,అమృత పథకం,స్వచ్ఛభారత్, విధీ దీపాలు,సి.సి.రోడ్లు,ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన,ప్రధాన మంత్రి ఉజ్వల యోజన,ప్రధాన మంత్రి మాతృ వందన యోజన,ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన,రైతులకు ఎరువులకు సబ్సిడీ,బాలింతలకు పౌష్టిక ఆహారం,పేద విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీయడానికి మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలు,యువత కోసం ప్రధాన మంత్రి కోషల్ యోజన తదితర పథకాలు అందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇంటి ఆదినారాయణ,మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

# 14న శ్రావణ్ కుమార్ నంద్యాల జిల్లా పర్యటన..!

-పర్యటన ను విజయవంతం చేయండి.-పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి.

-దళితులు, అంబేద్కర్ వాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.

-జై భీమ్ రావ్ భారత్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, దళిత రత్న నేషనల్ అవార్డు గ్రహీత, కేసీ చెన్నయ్య పిలుపు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** నంద్యాల జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామానికి ఈనెల 14వ తారీకు ఉదయం 9 గంటలకు జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ విచ్చేస్తున్నారు. కావున ఉమ్మడి కర్నూలు జిల్లా లోని 14 నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పార్టీ అధ్యక్షుల వారి పర్యటనను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కేసి చెన్నయ్య కోరారు. ప్రతి వాడ ప్రతి పల్లె ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. కేసీ చెన్నయ్య జై భీమ్ రావు భారత్ పార్టీ నంద్యాల జిల్లాజై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ నంద్యాల జిల్లా రాక జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం కొలిమిగుండ్ల గ్రామానికి ఈనెల 14వ తారీకు ఉదయం 9 గంటలకు జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ విచ్చేస్తున్నారు. కావున ఉమ్మడి కర్నూలు జిల్లా లోని 14 నియోజకవర్గాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పార్టీ అధ్యక్షుల వారి పర్యటనను విజయవంతం చేయాలని నంద్యాల జిల్లా పార్టీ అధ్యక్షులు కేసి చెన్నయ్య కోరారు. ప్రతి వాడ ప్రతి పల్లె ప్రతి మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేసీ చెన్నయ్య కోరారు.

# యోగా ఆంధ్ర అవగాహన సదస్సు.





**ఆంధ్రప్రగతి నంద్యాల జూన్ 11:** రాష్ట్ర ప్రభుత్వం ప్రోటోకాల్ ప్రకారం నిర్వహిస్తున్న యోగ - ఆంధ్రాలోభాగంగా నంద్యాల జిల్లాలో ధ్యానం యోగ పట్ల అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహిస్తున్న హార్ట్ ఫుల్ నెస్ ఇన్స్టిట్యూట్ శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలలో జరిగిన ధ్యానం - యోగ, కార్యక్రమాల సన్నివేశాలు. ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్ర మిషన్ మేనేజర్ శ్రీనివాసులు, యోగ మాస్టర్ ఆశ, శ్రీ రామ సుబ్బయ్య, డాక్టర్ వసంత పాల్గొన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమం, అలాగే ఆర్టీసీ కాలనీ నంద్యాల. వివిధ ప్రాంతాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల వివరాలు, దృశ్యాలు. పోలీసు శాఖలో ప్రతినిత్యం వారి వారి విధులు నిర్వహించేటప్పుడు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా, నిరుత్సాహం చందకుండా, డ్యూటీ పట్ల చక్కటి అవగాహన కలిగి ఉండి సంపూర్ణమైన ఆరోగ్యం సాధించాలంటే ప్రతి ఒక్కరూ పోలీసు అధికారులు అందరూ కూడా యోగా ధ్యానం వారి నిత్యజీవితంలో భాగస్వాములై ఉండి ప్రతి ఒక్కరూ దినచర్య గా పాటిస్తూ ఉండాలని ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ధ్యానం, యోగ వల్ల చాలా ప్రక్రియలు మీ జీవితంలో మార్పులు జరుగుతాయని ప్రతి ఒక్కరూ విశ్వసించి తీరాలని శ్రీ రామచంద్ర మిషన్ మేనేజర్ వారి సందేశంలో పోలీసు సిబ్బందికి ఉన్నత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం అంతా నంద్యాల జిల్లా ఎస్పీ ఉన్నత అధికారి అయిన శ్రీ అదిరాజ్ సింగ్ నాయకత్వం లో జరగడం చాలా ఆనందంగా ఉందని యోగ మాస్టర్, అలాగే శ్రీరామచంద్ర మిషన్ మేనేజర్ శ్రీనివాస్ కొనియాడారు. మా సంస్థ మీకు ఎల్లప్పుడూ ధ్యానం పట్ల అవగాహన, యోగా పట్ల అవగా ప్రతి ఒక్కరికి జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బందికి మేము ఎల్లవేళలా సహకరిస్తామని వారు తెలియపరిచారు. 11వ అంతర్జాతీయ యోగా దేను జూన్ 21న కన్నుల పండుగ నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారి సందేశంలో వివరించడం జరిగింది.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ కృపాకర్ జన్మదిన వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** ఎన్ ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల నియోజకవర్గ టీడీపీ నాయకులు మాజీ కౌన్సిలర్ కృపాకర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కొరకు నిస్వార్థంగా పనిచేసే నాయకుడు కృపాకర్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత స్థానాలకు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్వకేట్ ఖలీల్, గోవిందు నాయుడు,జోసెఫ్, ప్రభాకర్, జార్జ్, సుబ్బారాయుడు, అలీ, ముహమ్మద్ హుస్సేన్,బషీర్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాలు దిద్దించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్.

-నాగ మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసానికి విశేష స్పందన.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల 11:** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ శివాలయంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా బుదవారం నాడు నిర్వహించారు.వేద పండితులు అర్చకులు గ్రామ పెద్దలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ సిబ్బంది మహిళా పోలీసులు తదితరుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు సుమారు 60 మంది హాజరయ్యారు.అఖం శుభం తెలియని అక్షరాలు నేర్పించుకోవాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి తీసుకొని వచ్చి ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.హిందూ ధర్మంతగ్గి నైతిక విలువలు అంతరించిపోతూ ఆధ్యాత్మికతను మరిచిపోతున్న నేటి సమాజంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

తమ చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని జీవితాంతం మంచి తెలివితేటలతో జ్ఞానోదయంతో ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని అర్చకులు ప్రసాద శర్మ ఆశీర్వదించారు.సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చిన్నారులకు పలకలు బలపాలు ఇతర విద్యా సామాగ్రి అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరూపుతూనప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చదువుల తల్లి సరస్వతీ దేవికి విశేష పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిష్ గోపాల్, రామసుబ్బారెడ్డి, రమణ, సుబ్బరాయుడు స్వామి, అన్నెం సుధాకర్ రెడ్డి, అన్నెం నాగేశ్వర్ రెడ్డి, పూజారి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల వసతి గృహాల నిర్మాణం, బోర్ వెల్ నిర్మాణ పనులను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 11:** నంద్యాల పట్టణంలోని ప్రథమనందిశ్వర దేవస్థానం నందు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మంత్రి ఎన్ ఎండిఫరూక్ చేరుకోవడంతో వారికి దేవస్థాన కమిటీ సభ్యులు వేదపండితులు ఘనస్వాగతం పలికి ఆలయం నందు పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలైన నవనందులకు నిలయమైన ఈ ప్రాంతానికి నంద్యాల అని పేరు వచ్చిందని అటువంటి నంద్యాల పట్టణంలోని ప్రథమ నందిశ్వర స్వామి దేవస్థానం నందు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు.ఈ దేవాలయం నందు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వసతుల లేమితో పాటు ఈ ఆలయానికి వాటర్ ట్యాంక్ హెడ్, భక్తులకు టాయ్ లెట్స్ లేకపోవడంతో ఇక్కడికి వస్తున్న భక్తులు తరచు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో తన హయాంలో మహానంది పుణ్య క్షేత్రం తో పాటు ఓంకారం నవనందుల దేవాలయాల అభివృద్ధి చేసి మహానందిలో ఎడ్ల బల ప్రదర్శన పందాలను ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి అయ్యేలా కృషి చేస్తూ ఆ దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు.అదే విధంగా ఈ ప్రథమ నందిశ్వర స్వామి దేవాలయానికి చెందిన కొంతమేర భూమి అన్యాక్రాంతమైనదాని కమిటీ సభ్యులు మంత్రివర్యుల దృష్టికి తీసుకురావడంతో త్వరలో ఈ దేవాలాయ రికార్డులు పరిశీలించి భూమి రిసర్వే చేయించి ఆలయ భూమిని తప్పక కాపాడుతామని హామీనిచ్చారు.ఈ ఆలయానికి చెందిన కల్యాణమండపానికి రాజకీయ నాయకుల పేర్లు పెట్టడం మంచి సాంప్రదాయం కాదని, ఆ పేరుని ప్రథమ నందీశ్వర స్వామి కళ్యాణ మండపంగా మార్చి భక్తులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు కోరారు.ఈ సందర్భంగా ప్రథమ నందీశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏటువంటి సహాయసహకారాలు కావాలన్న కమిటీ సభ్యులు తన దృష్టికి తీసుకువస్తే తమ మిత్రులు రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రివర్యులు ఆనం రాంనారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి తప్పక పరిష్కరిస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్,దేవాలయ కమిటీ సభ్యులు రాం శివారెడ్డి, కృష్ణ రెడ్డి, శివారెడ్డి, శైలెంద్ర నాథ్ రెడ్డి, రాం నాథ్ రెడ్డి చలం బాబు మరియు వేద పండితులు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయండి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 11:**
జిల్లాలో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని పటిష్టంగా అమలు పరుస్తూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టర్ నెంబర్ లో ప్రధానమంత్రి మత్స్య సంపద అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తికి పటిష్ట చర్యలు తీసుకుంటూ మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పథకం ఫలితంగా చేపపిల్లల ఉత్పత్తిని స్థానికంగా పెంచటం ద్వారా రైతులు, మత్స్యకారులకు ప్రత్యక్ష లాభం చేకూరుతుందని తద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక స్థితి మెరుగుపడి సర్వాంధ్ర ప్రగతికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద నమోదైన 224 మంది లబ్ధిదారులలో ఇప్పటివరకు 129 యూనిట్లు భౌతికంగా స్థాపించబడ్డాయి. మిగిలిన 95 యూనిట్లను కూడా త్వరితగతిన అమలు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన మేరకు రాష్ట్రంలోని చేపల ఉత్పత్తిని 15% నుండి 30% వరకు పెంచే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా, చేపపిల్లల కొరతను దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రభుత్వ మత్స్య క్షేత్రాన్ని ఆర్ ఐ డి ఎఫ్ పథకం క్రింద అభివృద్ధి చేయాలని, అలాగే 7.5 ఎకరాల తంగడంచ మత్స్య క్షేత్రాన్ని మరింత విస్తరించాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా, వెలుగోడు రిజర్వాయర్ ప్రాంతంలో 15 ఎకరాలలో నూతనంగా చేపపిల్లల పెంపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి, జిల్లాలో చేపపిల్లల ఉత్పత్తిని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో క్యాప్టివ్ సీడ్ నర్సరీలు ఏర్పాటు చేసి, మత్స్య సంఘాలు మరియు లాభసాటి సమూహాల ద్వారా స్వయం పెంపకం ద్వారా లబ్ధిదారులు స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య సంపద అధికారి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలను

# పంపిణీ చేయాలని సిపిఐ డిమాండ్.



**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 11:**
డోన్ పట్టణం పట్టణంలోని నక్కి రామన్న భవనంలో విలేకరుల సమావేశంలో సిపిఐ డోన్ మండల కార్యదర్శి నారాయణ పట్టణ కార్యదర్శి మె టా రాముడు పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని రైతన్నలు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే సీజన్ ప్రారంభం కావడంతో దుక్కులు దున్నడంఎరువులు చెల్లడం తదితర సేద్యం పనుల్లో నిమగ్నమయ్యారు అనుకులిస్తే మరో 20 రోజుల్లో విత్తనాలు నాటి పనుల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందుగానే ప్రకటించింది సాగు విస్తరణం మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులే అంచనా కూడా వేశారు రైతులకు ఏ కొరత లేకుండా ఎరువులతోపాటు విత్తనాల పంపిణీ కూడా తక్షణమే సకాలంలో రైతులకు సబ్సిడీ విత్తనాలు తక్షణమే అందజేయాలని దాదాపుగా 20 రోజుల్లో పంటలు వేసుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు అందుకోసమే ఏ రైతు కూడా కొరత లేకుండా సబ్సిడీ విత్తనాలు తక్షణమే మంజూరు చేయాలని, ఇప్పటికే ప్రభుత్వ అధికారులు రైతాంగానికి అనేక విధాలుగా సకాలంలో ఆదుకుంటాం విత్తనాలు ఎరువులు గోడౌన్ లో నిలువ ఉంచామని పత్రిక ప్రకటన కె పరిమితం కాకుండా రైతుకు సకాలంలో విత్తనాలు అందజేసి ఖరీఫ్ సీజన్లో వేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు అదేవిధంగా రైతులకు ఎరువులకు వ్యవసాయ పెట్టుబడి కోసం బ్యాంకుల్లో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలుమంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.- జూన్ 12 - బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూన్ 11:**
బాలలను బడిలో చేర్పించకుంటే దేశం అంధకారానికి గురయ్యే ప్రమాదం ఉందని నిపుణులు తెలియజేస్తున్నారని ఎవరైనా బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ కేంద్రానికి సమాచారం అందించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. బాలలలో ముఖ్యంగా అణచివేతలకు గురౌతున్నవారికి సామాజిక భద్రతలు కల్పించేందుకు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాయి. అందుకు పూర్తిస్థాయిలో సహకారం అందించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. బాల కార్మికుల దుస్థితిని వెలుగులోకి తెచ్చి , పిల్లలను బడి లో చేర్పించె ప్రయత్నమే జూన్ 12 న పాటించే ఈ అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ప్రపంచంలోనే 14 ఏళ్ళలోపు వయసు వున్న బాలకార్మికులు అత్యధిక సంఖ్యలో మన దేశంలో వుంటున్నప్పటికీ ఈ బాల కార్మిక సమస్య భారత దేశానికే పరిమితంకాదు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో బాలలచే బలవంతంగా పనులు చేయిస్తున్నారు. 14 ఏళ్ళలోపు బాలలచే రోజుకు ఎక్కువ గంటలపాటు పనిచేయిస్తున్నారు. వారు పోషకాహారం లేక అనారోగ్యానికి గురిఅగుచున్నట్టు కొన్ని సర్వేల ద్వారా తెలుస్తుంది. బాల కార్మికులుగా వున్నారంటే బాలలకు వారి ప్రాథమిక హక్కు అయిన విద్యా హక్కును



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

దూరం చేయ్యడమే. విద్య లేదంటే ఇది నైపుణ్యంలేని స్థాయిలో దారిద్ర్యానికి దారితీస్తుంది. గత కొన్నేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం దోపిడీకి గురౌతున్న బాలల అవసరాలను,హక్కులను పరిష్కరించేందుకు తన వంతు కృషిని ముమ్మరం చేసింది. అయినా కొన్ని ప్రాంతాల లో సమస్య తీవ్రత అలాగే వుంది. బలమైన చర్యలను తీసుకోవాలంటే ప్రజల సహకారం పూర్తి స్థాయి లో అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. సంక్షోభంలో వున్న కుటుంబాలకు, బాలలకు దోహద పడేందుకు బాలలందరికీ విద్యావకాశాలను పెంపొందించాలి. అందుకే దేశం లోని స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరు ఈ సమస్యపై పోరాడేందుకు ముందుకు రావాలనేదే నేటి బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దిన్సోత్సవ ముఖ్య ఉద్యేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. వివిధ ప్రాంతాలలో పనిలో ఉన్న చిన్నారుల వివరాలను సంబంధింత అధికారులకు సమాచారం అందిస్తే వారికి మంచి భవిష్యత్తును అందించిన వారం అవుతాం. అందరూ సహకరిస్తే బాల కార్మికులు అనే వారు ఉండరు. బాలలు పనిచేస్తే ప్రతి ఒక్కరూ వెంటనే స్పందిస్తే ఎవరూ కూడా చిన్నారులను పనిలో పెట్టుకునేందుకు వీలు ఉండదు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు అందరూ సామాజికంగా తమ వంతు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. తమ పిల్లలు కాకపోయినప్పటికీ పనిలో ఉన్న బాలలకు మంచి భవిష్యత్‌ను అందించేందుకు ప్రతి పౌరుడు స్పందించాలి. వివిధ ప్రాంతాలలో పనిలో ఉన్న చిన్నారుల వివరాలు ప్రభుత్వ ఉచిత కాల్ కుఫోన్ చేయ్యాలి 1098 .. ఒక్క ఫోన్‌తో ఎంతో మంది బాలలకు బంగారు భవిష్యత్తు ఇవ్వవచ్చని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పించి మంచి భవిష్యత్తును అందించేందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# బాల కార్మిక చట్టాన్ని అమలు చేయాలి.






**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూన్ 11:**నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డి.ఎస్.పి సూచనల మేరకు ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శక్తి టీం మరియు చైల్డ్ లేబర్ ఆఫీసర్స్ తో కలిసి ఆళ్లగడ్డ లోని మెయిన్ రోడ్, కందుకూరు రోడ్డు, కోవెలకుంట్ల రోడ్డు మరియు నంద్యాల రోడ్డు ఏరియాలలో బట్టల షాపులు, మెకానిక్ షాపులలో చైల్డ్ లేబర్ గురించి తనిఖీలు చేయడం జరిగింది. బాల కార్మిక చట్టం అనేది పిల్లలను బలవంతంగా పని చేయించడం మరియు వారి బాల్యాన్ని నాశనం చేయకుండా రక్షించే ఒక చట్టం. ఈ చట్టం 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను పనిలో నియమించడాన్ని నిషేధిస్తుంది. 14 సంవత్సరంలోపు పిల్లలను పని లో పెట్టుకోవడం చట్ట రీత్యా నేరం,అలా పనిలో నియమించుకున్న వారు శిక్షర్హులు అవుతారని అవగాహన కల్పించారు.

# జగన్ పర్యటనపై మహిళల నిరసన

### మహిళలపై చెప్పులు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు

ఒంగోలు, **జూన్ 11ఆంధ్ర ప్రగతి :** ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

### నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

### గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

హైదరాబాద్,**జూన్ 11ఆంధ్ర ప్రగతి :** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

# డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం.

### నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, ఆత్మకూరు డీఎస్పీరామాంజి నాయక్ సూచనల మేరకు.

**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం క్రైమ్ జూన్ 11:**
శ్రీశైలం సి ఐ జి. ప్రసాదరావు మరియు సిబ్బంది, కర్నూల్ ఈగల్ సెల్ ఎస్ఐ సృజన్ కుమార్ ఆధ్వర్యం లో నంద్యాల జిల్లా శ్రీశైలం గ్రామం మరియు మండలం లొ డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీశైలం దేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజలు యువకులు, ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు పాల్గొనడం జరిగింది. సమావేశంలోసి ఐ జి.ప్రసాదరావు మాట్లాడుతూ.. డ్రగ్స్ సమస్య నేడు కేవలం ఒక ప్రాంతానీకో, రాష్ట్రానికి పరిమితం అయిన సమస్య కాదు. ప్రపంచంలో ఏ చిన్న ప్రాంతంలో నైనా ఉన్న సమస్యల్లో అతి ప్రధానమైంది. ఈ డ్రగ్స్ వ్యసనాల బారినపడుతున్న వారు తమ అమూల్యమైన ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకోవడమే కాకుండా వారి కుటుంబాలను,మొత్తం సమాజాన్ని సమస్యల లోకి నెట్టేస్తున్నారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా నేటి యువతరం, విద్యార్థులు ముందుకు సాగాలి. రాష్ట్రంలో గంజాయి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు ఈగల్ సెల్




స్థాపించబడింది. 'ఈగల్'( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ ) మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ ప్రత్యేక వ్యవస్థ పై ప్రజలకు, యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఈ టాస్క్ ఫోర్స్ విభాగం ఉంటుందన్నారు. గంజాయి విస్తరించడంలో కీలక పాత్ర పోషించే పెడ్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు, వినియోగించే వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి నియంత్రించడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని ప్రజలకు సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఎవరైనా రవాణా చేసిన అమ్మిన,వారు ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం శిక్షించబడతారు అన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# బన్నీ కథతో..ఎన్టీఆర్ సినిమా

## రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్



ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఒకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ- సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ- సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.

# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు- ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు- సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.



## కీర్తి సురేష్ మాల్దీవుల డైరీస్..

# భర్తతో రొమాంటిక్ వెకేషన్!



ప్రముఖ నటి కీర్తి సురేష్ ప్రస్తుతం తన భర్త ఆంటోనీ తట్టిల్‌తో కలిసి మాల్దీవుల్లో విహారయాత్రను ఆస్వాదిస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన అందమైన చిత్రాలను, వీడియోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మొదటగా, తెల్లటి దుస్తులు, పెద్ద టోపీ ధరించిన తన సెల్ఫీతో కీర్తి ఈ పోస్ట్‌ను ప్రారంభించారు. అనంతరం, వారు బస చేసిన రిసార్ట్‌లో షికారు చేస్తున్న చిన్న వీడియోను కూడా పంచుకున్నారు. అందమైన ప్రకృతి నేపథ్యంలో భర్త ఆంటోనీతో దిగిన ఓ చూడచక్కని జంట ఫోటోను కూడా ఆమె పోస్ట్ చేశారు. ఈ వెకేషన్‌లో కీర్తి చాలా రిలాక్స్‌, స్టైలిష్ లుక్స్‌లో కనిపించారు.భర్తతో కలిసి టేబుల్ టెన్నిస్ ఆడటం, బీచ్‌లో నడవడం, సముద్ర తీరాన సేదతీరడం వంటి ఆనందకరమైన క్షణాలను కీర్తి అభిమానులతో పంచుకున్నారు. మాల్దీవుల్లో వారు రుచి చూసిన నోరూరించే ఆహార పదార్థాల ఫోటోలను కూడా ఈ పోస్టులో చేర్చారు. చివరగా, మేకప్ వేయించుకుంటున్న ఒక సరదా క్లిప్‌ను కూడా ఆమె అప్‌లోడ్ చేసి, అది "పర్వాలేదు" అని సరదాగా వ్యాఖ్యానించారు. "మానసికంగా మాల్దీవుల్లో, శారీరకంగా ఇక్కడే (చివరి వరకు చూడండి)" అనే క్యాప్షన్‌ను ఈ పోస్టుకు జోడించారు.గత ఏడాది డిసెంబర్‌లో కీర్తి సురేష్, ఆంటోనీ తట్టిల్‌ల వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఇక సినిమాల విషయానికొస్తే, కీర్తి సురేష్ త్వరలో "రివాల్వర్ రీటా" అనే మహిళా ప్రాధాన్య కామెడీ చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. కె. చంద్రు దర్శకత్వం వహిస్తున్న ఈ తమిళ చిత్రంలో రాధికా శరత్‌కుమార్, రెడ్డిన్ కింగ్‌స్లే తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ పతాకాలపై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, సీన్ రోల్డాన్ సంగీతం అందిస్తున్నారు.

# ఇది ట్రైలర్ కాదు బ్యాంగర్

## : ఊహించని మిస్టరీలో 'తమ్ముడు'

యువ హీరో నితిన్ ఈసారి మరో డిఫరెంట్ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. వకీల్ సాబ్ దర్శకుడు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తమ్ముడు సినిమా టీజర్ నుంచే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇక దిల్ రాజు నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమాలో సీనియర్ నటి లయ కూడా ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతోంది. ఆమె హీరో నితిన్ కు అక్క పాత్రలో కనిపించబోతోంది. ఇక సినిమాకు సంబంధించిన కథ ఎలా ఉండబోతోంది అది అనే విషయంలో రకరకాల గాల్సిప్స్ వినపడగా. ఇప్పుడు ట్రైలర్ తరహాలో కొత్త ట్రెండ్ ను సెట్ చేస్తూ బ్యాంగర్ పేరుతో వీడియో రిలీజ్ చేశారు. సినిమా కాన్సెప్ట్ పై ఒక క్లారిటీ అయితే ఇచ్చారు. సినిమాలో ఇప్పటివరకు చూడని ఒక సరికొత్త కాన్సెప్ట్ హైలెట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. అక్క ఇచ్చిన మాట కోసం తమ్ముడు ఏం చేశాడు అలాగే ఇచ్చిన మాట ప్రాణం కంటే విలువైంది అనే అంశాన్ని ఇందులో హైలెట్ చేసినట్లుగా అర్థమవుతుంది.



# నవ్విస్తూనే ఆలోచింపజేసేలా 'సితారే జమీన్ పర్' తెలుగు ట్రైలర్..

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ ఆమిర్ ఖాన్ నుంచి వస్తున్న చిత్రం 'సితారే జమీన్ పర్'. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ ను బట్టి ఒక హృద్యమైన, భావోద్వేగభరితమైన స్పోర్ట్స్ డ్రామాగా సినిమా ఉండబోతోందని స్పష్టం చేస్తోంది. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్ర పోషిస్తుండగా, జెనీలియా దేశ్‌ముఖ్, డాలీ అహ్లువాలియా, గుర్ పాల్ సింగ్, బ్రిజేంద్ర కాలా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.ట్రైలర్‌లో ఆమిర్ ఖాన్.. గుల్షన్ అనే సమస్యలతో సతమతమయ్యే, కోపిష్టి వ్యక్తిగా కనిపిస్తారు. చట్టంతో కొన్ని చిక్కుల్లో పడటంతో, మానసిక వికలాంగులైన యువకులతో కూడిన ఒక బాస్కెట్‌బాల్ జట్టుకు కోచ్‌గా పనిచేయాల్సిన పరిస్థితి అతనికి ఎదురవుతుంది. ట్రైలర్‌లో చూపిన దాని ప్రకారం గుల్షన్ మొదట్లో ఆ యువకులను పాగల్ (పిచ్చివాళ్లు) అంటూ చులకనగా మాట్లాడతాడు. వారి పట్ల ఎలాంటి సానుభూతి, అవగాహన లేని వ్యక్తిగా ప్రవర్తిస్తాడు. అయితే, కథనం ముందుకు సాగే కొద్దీ గుల్షన్ ప్రవర్తనలో మార్పు వస్తుందని ట్రైలర్ సూచిస్తోంది.గతంలో ఆమిర్ ఖాన్ నటించిన 'తారే జమీన్ పర్' వంటి సామాజిక స్పృహ ఉన్న చిత్రాల తరహాలోనే, ఈ సినిమా కూడా హాస్యం, డ్రామా, బలమైన సందేశాన్ని సున్నితత్వంతో, వాస్తవికతతో మిళితం చేసిందనిపిస్తోంది. సినిమాలో జెనీలియా దేశ్‌ముఖ్, ఆమిర్ ఖాన్ సరసన నాయికగా నటిస్తున్నారు. ఇది కథలోని పాత్రల మధ్య సంబంధాలకు మరో కోణాన్ని జోడించనుంది.ఈ చిత్రం స్పానిష్ సినిమా 'ఛాంపియన్స్' ఆధారంగా తెరకెక్కిందని ప్రచారం జరుగుతున్నప్పటికీ, భారతీయ నేపథ్యానికి, మనసును హత్తుకునే భావోద్వేగాలకు ప్రాధాన్యతనిస్తూ, అందరికీ మరో అవకాశం ఇవ్వాలనే అంశాన్ని స్పృశిస్తున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌తో సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానున్న 'సితారే జమీన్ పర్', ప్రేక్షకులకు ఒక మంచి సినిమాటిక్ అనుభూతిని అందిస్తుందని చిత్ర వర్గాలు ఆశిస్తున్నాయి.



# దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి హఠాన్మరణం

టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి గుండెపోటుతో కన్నుమూశారు. ఇంట్లో అస్వస్థతకు గురికావడంతో వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అతడు గుండెపోటు-తో చనిపోయాడని డాక్టర్లు తెలిపారు. యజ్ఞం సినిమాకు దర్శకత్వం వహించి సినీ రంగంలోకి ప్రవేశించాడు. బాలకృష్ణ నటించిన వీరభద్ర సినిమాకు దర్శకుడిగా పని చేశారు. సౌఖ్యం, ఆటాడిస్తా, ఎం పిల్లో ఎం పిల్లడో, 'పిల్లా నువ్వు లేని జీవితం', 'తిరగబడరా స్వామి' అనే సినిమాలకు దర్శకత్వం వహించారు.




------

# లేడీ డాన్‌గా అనుష్క



కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు- సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు-ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు-ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.